





# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 3-4-2026 పేజీలు : 8


# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

- సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు
- అందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు
- సంగుపేట గుట్ట వద్ద పరిశ్రల ఏర్పాటుకు కృషి- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- అల్మాయిపేట గ్రామసభలో మంత్రి దామోదర రాజనర్సింహ

9 లో..




అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల్లో భాగంగా గురువారం అందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటైన గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న

## ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలి

**మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం**
**- కమిషనర్ దివ్య దేవరాజన్**
**ప్రజాపాలన**
**- ప్రగతి ప్రణాళికతో గ్రామాల్లో సంక్షేమం విస్తరణు**
**- కలెక్టర్ పి. ప్రావీణ్య**

కొండాపూర్ ప్రజా జ్యోతి : మండలం తోగార్పల్లి గ్రామంలో గురువారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు.గ్రామ సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గ్రామ ప్రజలకు వినిపించారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో అమలవుతున్న పలు కీలక పథకాల వివరాలను వెల్లడించారు. మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం: కమిషనర్ దివ్య దేవరాజన్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... జిల్లాలో అధిక శాతం అధికారులుగా మహిళలే ఉన్నారని..

మిగతా 2లో...

# హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక

- పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే
- మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
- హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఎమ్మెల్యే
- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే
- హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు

7 లో..



## శ్రీ చైతన్య పాఠశాలలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ వేడుకలు



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
తూప్రాన్-1 శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పీపీ-2, 5వ తరగతి పూర్తి చేసిన చిన్నారులు గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో మెరిసిపోతూ స్టేజ్‌పై సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోన్-1 ఏజీఎం జి.వి. రమణరావు, తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి హాజరై విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. జోనల్ కోఆర్డినేటర్ రవి, అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేశ్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ లావణ్య, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్లు కావ్యరెడ్డి, అన్నపూర్ణ కూడా పాల్గొని పిల్లల ప్రతిభను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి, ఐకాన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ కళావతి, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ ఉష, ఉపాధ్యాయ బృందం కలిసి ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భారీగా హాజరై తమ పిల్లల విజయాన్ని ఆనందంగా సెలబ్రేట్ చేసుకున్నారు.

## గ్రామసభలో సమస్యల పై గళమెత్తిన గ్రామస్తులు

**-పరిష్కారానికి హామీ ఇచ్చిన సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**



**తుఫాన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చలు వేడెక్కాయి. గ్రామస్తులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు, ఫంక్షన్ హాల్ అవసరం, భూముల రీ సర్వే ఆలస్యం, పంచాయతీ రాజ్ రోడ్ల దుస్థితి, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అన్యాయాలపై గట్టిగా స్పందించారు. నిజమైన అర్హులకు ఇళు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు, యువత కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మధుసూదన్, వి.బి.జి రాంజీ, టెక్నికల్ అసిస్టెంట్ సత్యం, ఉప సర్పంచ్ స్వామి, జి.పి.ఓ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, సురేందర్ రావు, సభ్యులు కృష్ణ, వేణుగోపాల్, తిరుపతి, రేఖతో పాటు అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామసభ నిర్వహణ

**-డి ఎల్ పి ఓ సాయి బాబా**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 2:**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై గ్రామసభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఎల్‌పీఓ, మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు 99 రోజుల ప్రణాళికపై అధికారులతో చర్చించి, వివిధ శాఖల సమన్వయంతో సాధించిన పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో చర్చించి ఫీడ్బ్యాక్ సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నూతన నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తతో ఎరువుల తయారీ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే సర్పంచ్, కార్యదర్శికి సమాచారం అందించాలని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. అనంతరం చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా 99 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేశామని చెప్పారు. పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీధి దీపాలు, మురికి కాలువల శుభ్రత, నీటి సమస్య నివారణకు కొత్త బోర్లు త్రవ్వించడం చేపట్టినట్లు తెలిపారు. అలాగే మహిళా సమైక్య భవనం, అంగన్వాడీ భవనం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు, విద్యుత్ ఏఈ సాయికుమార్, ఏఈఓ సాహితి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం, అంగన్వాడీ సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు, పూర్ణిమ యేసయ్య వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కౌడిపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర- ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 2:**
కౌడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతిని స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గ్రామ పురోహితులు రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖ వ్యాపారవేత్త ఉడుత రాజు నాగరాణి దంపతులు అభిషేకం, పంచామృత అభిషేకం, చందన అలంకరణ, నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ట్రాక్టర్ పై హనుమాన్ ఆలయం నుండి సర్పంచ్ కృష్ణ గౌడ్ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు .ప్రధాన వీధుల గుండా భారీ భక్తజనంతో శోభాయాత్ర కొనసాగింది. అనంతరం శ్రీ అభయ రామాలయం వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించారు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ వార్డు సభ్యులు, ప్రశాంత్ మురళి నాయక్, దేవేందర్ ,లక్ష్మి శరత్ కుమార్ , సందీప్ కుమార్, రమేష్ నాయక్ ,గ్రామ పెద్దలు సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్ ,ఉడుత మురళి, జగన్ ,యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా , చంద్రం మనోహర్ గౌడ్ , ,చంద్రం కిషోర్ గౌడ్ కుర్మ లక్ష్మణ్, బచ్చలి నాగరాజు, సురేష్ గ్రామస్తులు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక శోభతో హనుమాన్ జయంతి వేడుకలు

**తూప్రాన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
మెదక్ జిల్లా తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గురువారం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో 250 మంది మాలధారులు, వందలాది భక్తులు పాల్గొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఈ ఆలయంలో జయంతి ఉత్సవాలు విశేషంగా జరుగుతుండగా, ఈ సందర్భంగా మాల విరమణ కార్యక్రమం కూడా నిర్వహించారు. చందన అభిషేకం, లక్ష ఆకుపూజ, లక్ష పుష్పార్చన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తి, నియమ నిష్ఠలతో జీవించాలని ఆత్రేయ శర్మ సూచించగా, ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సమత కాశిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చైత్ర పౌర్ణమి హనుమాన్ జయంతి సందర్భంగా గురు పీఠంలో వైభవంగా పూజా కార్యక్రమాలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
గురువారం చైత్ర శుద్ధ పౌర్ణమి,హనుమాన్ జయంతి,పరమ పవిత్రమైన రోజున శ్రీ గురు పీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం గురుపరంపర దేవాలయం,పంచవటి,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఉదయం 6:30 గంటలకు ప్రారంభమైన కాకడ ఆరతి అనంతరం బాబా అభిషేకం,శతనామార్చన,ఆరతి సమర్పించబడింది.అలాగే శ్రీ దత్తాత్రేయ మహాస్వామి దేవాలయంలో కూడా అభిషేకం,శతనామార్చన,ఆరతి నిర్వహించబడింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గురుదేవులను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం శ్రీ జిల్లా దయానంద్ గౌడ్, శ్రీమతి స్వరూప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది.అనంతరం మధ్యాహ్న పూజలు ముగిశాయి.సాయంత్రం 6 గంటలకు సంధ్య ఆరతి నిర్వహించబడింది.హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా,సుందరకాండ పారాయణం చేశారు.రాత్రి 8 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా శేజ్ ఆరతి అనంతరం పూజా కార్యక్రమాలు ముగిశాయి.ఈ సందర్భంగా గురు పీఠాన్ని దర్శించిన భక్తులందరికీ శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా,శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు లభించాలని,ప్రతి ఒక్కరిలో భక్తి,ప్రేమాభావాలు పెంపొందాలని,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గురు పీఠం అర్చకులు శ్రీ శక్తి తివారి,శ్రీ ఆశిష్ తివారి ఆశీర్వదించారు.



# దంతాన్‌పల్లిలో గ్రామ సభ--గ్రామ అభివృద్ధిపై కీలక చర్చలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు అధ్యక్షత వహించగా,ఉపసర్పంచ్ నిమ్మల రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చలు జరిగాయి. పంచాయతీ పరిధిలోని మౌలిక వసతులు,పారిశుధ్యం,తాగునీటి సమస్యలు,రోడ్ల అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలపై అధికారులు మరియు ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.సర్పంచ్ మమత నర్సింలు గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ నిమ్మల రవి కూడా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీ




సెక్రెటరీ యుగేందర్,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ సభ విజయవంతంగా ముగిసింది.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యందు జిల్లా వైద్యాధికారి ఉన్నారా లేదా

### -రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్త

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యందు డి ఎం హెచ్ ఓ జిల్లా వైద్యాధికారి ఉన్నారా లేదా అన్న చందంగా నడుస్తున్నది,ఇక్కడ జిల్లా వైద్యాధికారి ఉన్న పనిచేస్తున్న ఉమా గౌరీ అసలు ప్రజాప్రతిలతో మాట్లాడదు ఒకవేళ ప్రజా ప్రతినిధులు ఏదైనా సమస్య చెబితే ఆ సమస్యను పట్టించుకోవడం బదులు



ఆ యొక్క ప్రజాప్రతినిధి ఒక ఫోను బ్లాక్ లిస్టులో పెడుతుంది, ఈ యొక్క మేడ్చల్ జిల్లా చుట్టూ ఐదు నుంచి ఆరు జిల్లాలు ఉన్నాయి ఇక్కడ ప్రక్కన జిల్లాల నుండి పేద ప్రజలు వైద్యం గురించి జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 కు ఆనుకుని ఉన్న సుమారు సుచిత్ర నుండి మేడ్చల్ వరకు 40 నుండి 50 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి ఇక్కడ ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటు లేకపోవడం వలన పేద ప్రజలు గత్యంతరం లేక ప్రవేట్ ఆసుపత్రుల్లోనే చికిత్స చేయించుకుంటారు,ప్రజలకు లక్షల రూపాయల బిల్లులు వేస్తూ తాగుతున్నారు, ఈ యొక్క ఆసుపత్రుల యజమాన్యం లతో డిఎంహెచ్వో కలిసి వారి సాగిస్తున్న అరాచకాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారు ఈ యొక్క డిఎంహెచ్ఓ కలెక్టర్ చెప్పిన ఆమె తన యొక్క స్వభావమును మార్చుకోవడం మానలేదు, దురాహంకారంగా ప్రజాప్రతినిధుల గురించి ఫోన్స్ చేస్తే వారి ఫోన్ నెంబర్స్ లిఫ్ట్ చేయదు, ఈ దీయమిచ్చు ఉమా గౌరీ వారి యొక్క పద్ధతిని ఇలాగే కొనసాగిస్తే ఇక్కడ ప్రజాప్రతినిధులు అందరూ ముఖ్యమంత్రి కి, ఆరోగ్యశాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది ఇక్కడ ఉన్న ప్రైవేట్ మాఫియా చేతుల్లో ఈ యొక్క ఆఫీస్ ఆసుపత్రిలో ఉన్నాయి, కాబట్టి దీన్ని తక్షణమే బదిలీ చేయాలని ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు, ఈ జిల్లా వైద్యాధికారి జిల్లా కలెక్టర్ మాట వినదు ప్రజాప్రతినిధుల మాట వినదు మరి పేద ప్రజల పరిస్థితి ఏంటి అని ప్రజలు వాపోతున్నారు ముఖ్యమంత్రి కలలు కంటున్న ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఈ విధంగా జిల్లా వైద్యాధికారి వైఖరి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిపెడుతుంది అని పలువురు భావిస్తున్నారు, ఈ జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ గారి చెరువు తీసుకుని ప్రైవేట్ ఆస్పత్రుల్లో అరాచకం ఆగుతుంది పేద ప్రజలకు లబ్ధి పొందుతారని పలువురు భావిస్తున్నారు.

# అంగన్వాడీ ఆయమ్మ బాలమణికి ఘన సత్కారం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02 :**
దంతాన్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఆయమ్మగా సేవలందించిన ఏనుగందుల బాలమణి రిటైర్మెంట్ వయస్సు పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,ఉపసర్పంచ్ నిమ్మల రవి,పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని బాలమణి సేవలను ప్రశంసించారు.

# దంతాన్‌పల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై పరిశీలన

### - సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి



గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,ఉపసర్పంచ్ నిమ్మల రవి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత,శుభ్రత,పోషక విలువలు వంటి అంశాలను విద్యార్థులతో మాట్లాడి భోజనం గురించి వారిఅభిప్రాయాలనుతెలుసుకున్నారు,పిల్లలకు అందించే ఆహారం పరిశుభ్రంగా, పోషకాహారంతో ఉండాలని,వారి ఆరోగ్యం,విద్యాభివృద్ధికి ఇది ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉపసర్పంచ్ నిమ్మల రవి కూడా పాఠశాల సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగుపరచాలని నిర్ణయించారు.అలాగే విద్యార్థులతో కలిసి సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు,ఉప సర్పంచ్ రవి పాలకవర్గ సభ్యులు పాఠశాలలో భోజనం చేశారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా జడ్జి నీలిమ ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
హనుమాన్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా జడ్జి నీలిమ శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల అభయారణ్యంలో స్వయంభుగా వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఆలయంలో పూజలుచేసి స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.అనంతరం దేశం,రాష్ట్రం శాంతి,సుభిక్షాల కోసం ప్రార్థనలు చేశారు.ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగగా,పలువురు భక్తులు కూడా స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బజరంగ్ దళ్ నిర్వహణలో భారీ హనుమాన్ శోభాయాత్ర





**తూప్రాన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా భారీ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గత 11 ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ శోభాయాత్రను బిఆర్ఎస్ నాయకులు బొంది రవీందర్ గౌడ్, కొక్కొండ కాశిరెడ్డి,ఆర్గనైజర్ చిన్న లింగ్ కార్తీక్ గౌడ్ ప్రారంభించారు. మహంకాళి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ భారీ శోభయాత్ర బస్టాండ్, వినాయక్ నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల మీదుగా భక్తి నినాదాలతో ముందుకు సాగింది.జై హనుమాన్ నినాదాలు, ఢోళ్ వాద్యాలు, కాషాయ జెండాలతో పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరం సత్యలింగం, జైపాల్ నాయక్, చెలిమల రాములు, అలాగే బీజేపీ నాయకులు మహేష్ గౌడ్, కంటయపాలెం వేణుగోపాల్, సంతోష్, నరసింహారెడ్డి, నాగరాజు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామసభలో తెలంగాణ గీతం

### సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా

**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 2):**
గురువారం రేగోడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ కార్యక్రమాన్ని మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా అధ్యక్షతన రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వీన్ చోటుమియా మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో మన గ్రామీణాభివృద్ధిని ప్రజల సహకారం తో అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలుపై గ్రామసభలో తెలిపారు.




# శివ్వంపేటలో ఘనంగా శ్రీ కోదండ రామస్వామి రథోత్సవం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్చి 27న కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆనంతరం వారం రోజులపాటు వివిధ అవతార రూపాల్లో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవలు కొనసాగాయి.ఈ వేడుకలలో భాగంగా చివరి రోజు గురువారం శ్రీ కోదండ రామస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వేద పండితులు శాస్త్రులు వామన శర్మ,రాఘవేంద్ర శర్మ,ఆలయ పురోహితులు చందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు.రథోత్సవం గ్రామ ప్రధాన వీధుల గుండా వైభవంగా సాగింది.మహిళలు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు.భక్తులు "కోదండ రామస్వామి గోవిందా గోవిందా" అంటూ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,ఉపసర్పంచ్ ఈసుగారి మల్లేశం,మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ముద్దాగళ్ల లక్ష్మీనరసయ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వెల్దుర్తి గ్రామసభలో అధికారులపై ప్రశ్నల దాడి

### -సమస్యలపై గట్టిగా నిలబడిన గ్రామస్తులు-గ్రామ సమస్యలపై అధికారులకు పలు సూచనలు






**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఏప్రిల్ 02:**
వెల్దుర్తి మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు తమ సమస్యలపై గట్టిగా స్పందించారు. గ్రామంలో నెలకొన్న ఇబ్బందులను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ సంబంధిత అధికారులను నేరుగా ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందడం లేదని డాక్టర్ శిరీషపై అసంతృప్తి వ్యక్తం చేయగా, విద్యుత్ పనుల్లో ప్రైవేట్ వ్యక్తులను ఉపయోగిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారంటూ విద్యుత్ ఏఈ పెంట్యా నాయక్‌ను నిలదీశారు. అలాగే పలు కాలనీల్లో కలుషిత నీటి సరఫరా, మురుగు కాలువల పరిశుభ్రత లోపాలపై పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డిని ప్రశ్నించారు.గ్రామసభలో వచ్చిన సమస్యలను సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఆడిట్ అధికారి రాకేష్, ముఖ్యంగా మంచినీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్, అంగన్వాడి సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు మా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

### పదో వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్

**అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి):**
సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పదో వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం 10వ వార్డులో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వార్డు సమస్యలు చర్చించి, వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, వంటి పథకాల లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను




పొందేందుకు సంబంధిత అధికారులను కలిసి అవసరమైన పత్రాలు సమర్పించాలని వార్డ్ ఆఫీసర్ అంజన్న, సబిత లు కోరారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్లోళ్ల రేఖ ప్రవీణ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, కుమ్మరి సుధాకర్, తుపాకు లక్ష్మణ్, ఆకుల నాగేష్, వడ్ల మానయ్య, సాయి, రమేష్ మురళి, మహేష్, భాస్కర్, గుర్రపు కృష్ణ, కూర మల్లేశం, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ్వంపేట మండలంలో మొక్కుబడిగా సాగిన గ్రామసభలు

### వివిధ గ్రామాల గ్రామసభలకు అధికారులు,సిబ్బంది గైరాజర్



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 02::**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో గురువారం నాడు పలు గ్రామాల్లో జరిగిన గ్రామసభలు నామమాత్రంగా జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతుంది.ఈ విషయంపై ఆయా గ్రామాల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.. ప్రజా పాలన.ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈ గ్రామ సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిపై చర్చించవలసి ఉంటుంది. ఈ గ్రామ సభలలో ఆయా గ్రామాల ప్రజలు సమస్యలపై వినతిపత్రం కూడా అక్కడికి వచ్చిన అధికారులకు గ్రామ కార్యదర్శులకు అందజేయడం జరిగింది..ఎదుల్లాపూర్ లో జరిగిన గ్రామసభలో సర్పంచ్ కల్లూరి హనుమంతరావు,శివ్వంపేటలో జరిగిన గ్రామసభలు సర్పంచ్ ఆర్ వెంకటేశ్వర్లు ఉపసర్పంచ్ గారి మల్లేష్,గూడూరు గ్రామసభలు సర్పంచ్ బ్యాగరీ నరసయ్య,చంది గ్రామసభలో సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్,ఉపసర్పంచ్ సౌజన్య,పెద్ద గొట్టిముక్కలలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ ఏం నవీన్, సికిండ్లపూర్ గ్రామసభలో సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి,శభాష్ పల్లి గ్రామ సభలో సర్పంచ్ అయ్యగారి యాదగిరి.గోమారం గ్రామసభలో హైమావతి ఆంజనేయులు,చిన్న గొట్టిముక్కుల గ్రామసభలో సర్పంచ్ సింగయ్యపల్లి నారాయణరావు,తిమ్మాపూర్ గ్రామసభలో సర్పంచ్ రాజు,కొంతాన్ పల్లి గ్రామ సభలో సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి,తదితరులతోపాటు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# జోగిపేటలో లంకా దహనం

**- భారీగా పాల్గొన్న పరిసర గ్రామాల ప్రజలు - అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన**

**- ఆకట్టుకున్న రామ, లక్ష్మణ, హనుమంతు ల వేషధారణ**

**- రెండు గంటల పాటు కొనసాగిన రంగుల బానసంచాల కాల్పులు**

**- పది తలల రావణుడి పేల్చివేతతో ముగిసిన లంక దహనం**






**అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి):**
జోగిపేటలో జోగినాథ జాతరలో భాగంగా బుధవారం రాత్రి లంకా దహన కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. జాతరలో భాగంగా లంక దహన కార్యక్రమాన్ని బుధవారం రాత్రి 9గంటలకు ప్రారంభిం అర్ధరాత్రి వరకు కొనసాగించారు. గత కొన్ని దశాబ్దాలుగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లంకా దహన కార్యక్రమాన్ని జోగినాథ జాతరలో భాగంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాంస్కృతిక కార్యక్రమాలతో మొదలైన లంకా దహన కార్యక్రమంలో మొదట చిన్నారులు తమ నృత్య ప్రదర్శనను చేశారు. నక్షత్ర అకాడమీ భరతనాట్యం బృందం, చాపల అనుపమ, నాగలక్ష్మి, సంజన, చిట్యాల ఆశ్రిత, చిన్నారుల బృందం భక్తిరస ప్రధానమైన పాటలకు అనుగుణంగా అభినయం చేస్తూ చిన్నారులు లయ బద్ధంగా నృత్యం చేయడం అందరినీ ఎంతగానో అలరించింది. నాట్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు పుర ప్రముఖులు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం రంగురంగుల



బాణసంచాలు, తారాజువ్వలు కాలుస్తూ 2 గంటల పాటు జరిగిన లంకా దహనం వైభవోపేతంగా జరిగింది. 30 అడుగుల ఎత్తులో పది తలల భారీ రావణాసురుడి ప్రతిమను స్థానిక ఎన్టిఆర్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసి, రిమోట్ ఆధారిత బాంబుల తో పేల్చి లంకా దహనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా కార్యక్రమం అధ్యంతం కట్టిపడేసే రంగురంగుల బానసంచాలు, తారాజువ్వలు కాల్చుతుంటే చూపరులు తమ దృష్టిని మరల్చలేకపోయారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిల్ శేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, కొత్త శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, హెచ్ రామా గౌడ్, పడిగే సత్యం మాజీ వార్డ్ మెంబర్లు ప్రవీణ్, కౌన్సిలర్ శ్రీను, సరొత్తంరెడ్డి, గుర్రం కృష్ణ, సైలాన్, కాలేజ్, కొరబోయిన నాని, ఆకుల నందు, పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## విజయవంతంగా హనుమాన్ విజయోస్తవ శోభాయాత్ర



**ప్రజా జ్యోతి రేగోడ్( ఏప్రిల్ 2):**
మండలంలోని రేగోడు గ్రామంలో వీర హనుమాన్ మందిరం నుండి శోభయాత్ర ప్రారంభం అయి, హనుమద్భక్తులు గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలు చేసారు.హనుమాన్ సేవా సమాజ్-రేగోడ్ ఒ భజరంగ్ దళ్ సభ్యులు గ్రామంలో 800 హనుమాన్ చాలీసా పారాయణ పుస్తకాలను ని ఇంటింటికి పంపిణి చేసారు. రేగోడ్ గాంధీ చౌక్ వద్ద భక్తులందరు సామూహిక హనుమాన్ చాలీసా పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో కొల్చేల్మ చంద్రశేఖర్ సార్ (600) మరియు ఆలంపల్లి రాజేశ్వర్ గుప్త గార్లు (100) పుస్తకాలను అందించినందుకు హనుమాన్ సేవా సమాజ్ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు.

## హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం నామ ప్రవంతి

**జహీరాబాద్, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి న్యూస్):**




ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వార్డు సభల్లో ప్రజల గొంతుకగా నిలిచారు. జహీరాబాద్ 27వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నామ ప్రవంతి గురువారం మునిసిపల్ కార్యాలయం ఆవరణలో జరిగిన వార్డు సభలో ఆమె పాల్గొని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో జరుగుతున్న జాప్యం పై అధికారులను, ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి సంధించిన బహిరంగ లేఖను ఆమె విడుదల చేశారు. సభలో నామప్రవంతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయహస్తం హామీలు నేడు అటకెక్కాయని విమర్శించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పేదలు తమ హక్కుల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళకు ఇస్తామన్న 2500 ఇప్పటివరకు అతీగతీ లేదని, ఇది మహిళా లోకాన్ని వంచించడమేనని మండి పడ్డారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో వెయ్యికి పైగా వితంతు,వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రారంభంలో వచ్చిన ఉచిత విద్యుత్ ఇప్పుడు సాంకేతిక కారణాలతో చాలా మందికి అందడం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై స్పష్టత లేదని, అలాగే 500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే అదనంగా తులం బంగారం ఇస్తామన్న హామీ ఎప్పుడు నెరవేరుతుందని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాటం వార్డ్ సభల పేరుతో కాలయాపన చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆమె అధికారులను కోరారు. 27వ వార్డు ప్రజల ప్రతినిధిగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ఊరుకునేది లేదని నామ ప్రవంతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 32 వార్డ్ కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్, ప్రజలు పాల్గొన్నారు.

# హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక

- పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే
- మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
- హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఎమ్మెల్యే
- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే
- హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు



మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 02 : మెదక్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వయంగా ఎమ్మెల్యే వడ్డించారు రామభక్త హనుమా ,జై హనుమాన్ జై జై హనుమాన్ అనే నినాదాలతో మెదక్ పట్టణ పురవీధులు హనుమాన్ భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగాయి. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం అని అభివర్ణించారు.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. అని అన్నారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్,ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు ఆదర్శం

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 02 : కలం, సామాజిక సమానత్వం, న్యాయంకోసం పోరాడిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయక మని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతివేడుకల్లో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మంగా రమేష్ గౌడ్, రేణుక ఎల్లమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ విద్యాధర్ గౌడ్, సంఘ నాయకులు నర్సింహులు గౌడ్, సురేందర్ గౌడ్, నాగరాజు గౌడ్,




యాదగిరి గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ గౌడ్ సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్,లవన్, భాను ప్రకాష్,ఆరీఫ్, నర్సింహు లు,సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్



అల్లాదుర్గం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. మండలం లోని ఆయా గ్రామాలలో గురువారం అధికారులు ప్రజాపాలన నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన,. ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో నిర్వహించిన ' గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి పేదవాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభల్లో అర్హులైన లబ్దిదారులను గుర్తించి సక్రమంగా తీర్మానాలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచ్ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాదాయిపల్లిలో గ్రామసభ విజయవంతం

టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 02 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గురువారం రోజున మండల పరిధిలోని దాదాయిపల్లిలో గ్రామ సభ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఓ యాదయ్య మాట్లాడుతూ..మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు జరుగుతోంది.ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు మహాలక్ష్మి పథకం,ఇందిరమ్మ ఇళ్లు , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,రూ. 500 గ్యాస్ సిలిండర్ ,కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశు ధ్య మెరుగుదల, పెండింగ్ సమస్యల వేగవంతం పరిష్కారం దిశగా ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేవిధంగా ఉండాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ సురేష్ బాబు, ఎంపీడీవో రియాజుద్దీన్ ,టేక్మాల్ మండలం స్పెషల్ ఆఫీసర్ గోపాల్ , పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్ ,రాకేష్ , జిపిఓ ప్రవీణ్ ,టీఏ లక్ష్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, వివోఏ సాయిలు ,మాజీ వైస్ ఎంపీపీ మంజుల రాజు గౌడ్,గ్రామ పెద్దలు సుధాకర్ గౌడ్ , రవీందర్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన చక్రవర్తి పోరాటాలకు స్పూర్తి సర్వాయి పాపన్నగౌడ్

## ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 02 : అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతర ప్రేరణగా నిలిచిన, తెలంగాణ గడ్డపై తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు. అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా, అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాటాలకు నిరంతర స్పూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా గుర్తు చేసుకున్నారు.మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్,ప్రజా ప్రతినిధులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

అల్లాదుర్గం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు జరిగాయి. భక్తులు పురవీధుల్లో రామనామ స్మరణతో పాదయాత్ర నిర్వహించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భజనలు, కీర్తనలతో ఆంజనేయ స్వామిని ఆరాధించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమ్మర్ కూలింగ్ డ్రింక్స్-ఎండల్లో అమృతం లాంటి డ్రింక్

## ఇంట్లోనే సింపుల్‌గా తయారు చేసుకోండిసమ్మర్ కూలింగ్ డ్రింక్స్





**కల్హే ర్.2.ఏప్రిల్.ప్రజా జ్యోతి :**
వేసవికాలంలో సూర్య భానుడి భగభగలు వేసవి గాలులు అధిక వేడి శరీరం చెమటకక్కడం డీహైడ్రేషన్ వంటి రకరకాల సమస్యలకు మొదటి కారణం సూర్య భగవానుడి వేడి వలన మొదలవుతుంది. మెల్లిమెల్లిగా వేసవి తాపం పెరిగిపోతోంది. అసలే పిల్లలకు పరీక్షలు అయిపోయి సెలవులు రాబోతున్నాయి.దీంతో ఎండల్లో ఎక్కడికైన బయటికి వెళ్తే వెంటవెంటనే గొంతు తడారి పోవడం సహజంగా జరుగుతుంది. ఆ టైంలో బయట దొరికే కృత్రిమ పానీయాల తాగడం కంటే, ఇంట్లోనే హెల్తీగా, సింపుల్‌గా తయారు చేసుకునే డ్రింక్స్ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ వేసవి కాలంలో శరీరానికి చల్లదనాన్ని, తక్షణ శక్తిని ఇచ్చే ఒక అద్భుతమైన ఎనర్జీ డ్రింక్ గురించి మీకు తెలుసా. అదే నీరసాన్ని తగ్గించి, శరీర వేడిని నియంత్రించే 'డ్రై ఫ్రూట్ మిల్క్'. ఈ డ్రై ఫ్రూట్ మిల్క్ పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చుతుంది. దీనిని సింపుల్‌గా ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**కావలసిన పదార్థాలు:**డ్రై ఫ్రూట్స్: బాదం (10), జీడిపప్పు (12), పిస్తా (12).పాలు: 1 లీటర్.సబ్జా గింజలు: 2 టీస్పూన్లు.ఫ్లేవర్ కోసం: యాలకులు (2-3), సోంపు (పావు టీస్పూన్), కుంకుమపువ్వు (చిటికెడు -- ఆప్షనల్).స్వీట్నెస్: పంచదార లేదా పటిక బెల్లం (1/3 కప్పు).చిక్కదనం కోసం: కస్టర్డ్ పౌడర్ లేదా కార్న్ ఫ్లోర్ (2 టేబుల్ స్పూన్లు).అదనపు రుచికి: ఎండిన గులాబీ రేకులు (రోజ్ పెటల్స్).**తయారీ విధానం..**ముందుగా సబ్జా గింజలను నీళ్లలో నానబెట్టుకోవాలి. అలాగే బాదం, జీడిపప్పు, పిస్తాలను 2-3 గంటల పాటు నానబెట్టి, బాదం, పిస్తా పై పొట్టు తీసుకోవాలి. వలిచిన డ్రై ఫ్రూట్స్‌ను మిక్సీ జార్‌లో వేసి, అందులో సోంపు, యాలకులు, ఎండిన గులాబీ రేకులు, కస్టర్డ్ పౌడర్, పంచదార వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. తర్వాత కొద్దిగా పాలు, కుంకుమపువ్వు వేసి స్మూత్ పేస్ట్‌లా చేసుకోవాలి. తర్వాత ఒక మందపాటి గిన్నెలో లీటర్ పాలు పోసి పొంగివచ్చే వరకు మరిగించాలి. పాలు మరిగాక, ముందుగా సిద్ధం చేసుకున్న డ్రై ఫ్రూట్ పేస్ట్‌ను అందులో వేసి ఉండలు కట్టకుండా కలుపుతూ 5-10 నిమిషాల పాటు మీడియం ఫ్లేమ్ మీద మరిగించాలి. పాలు చిక్కబడ్డాక స్టవ్ ఆపి పూర్తిగా చల్లారనివ్వాలి. పూర్తిగా చల్లారిన పాలలో నానబెట్టుకున్న సబ్జా గింజలు, సన్నగా తరిగిన డ్రై ఫ్రూట్ ముక్కలు వేసి కలపాలి. దీన్ని గంట సేపు ఫ్రిజ్‌లో ఉంచి చల్లగా సర్వ్ చేసుకుంటే ఎంతో రిఫ్రెషింగ్‌గా ఉంటుంది. ఈ డ్రింక్‌లో వాడే సబ్జా గింజలు రోజ్ పెటల్స్ శరీర ఉష్ణోగ్రతను వెంటనే తగ్గిస్తాయి. డ్రై ఫ్రూట్స్ శరీరానికి అవసరమైన పోషకాలను అందించి తక్షణ శక్తిని ఇస్తాయి. మధ్యాహ్నం లంచ్ తర్వాత లేదా సాయంత్రం వేళల్లో ఈ డ్రింక్ తాగడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది.ప్రయోజనాలు ఇవే..ఈ డ్రింక్‌లో ఉండే బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఎండ వల్ల కలిగే నీరసాన్ని తగ్గించి, శరీరానికి వెంటనే శక్తిని ఇవ్వడానికి ఇవి సహాయపడతాయి. సబ్జా గింజలు సహజసిద్ధమైన కూలెంట్స్. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో ఇవి అద్భుతంగా పనిచేస్తాయి. గులాబీ రేకులు కూడా శరీరాన్ని లోపల నుంచి చల్లబరిచి, రిఫ్రెషింగ్ అనుభూతిని ఇస్తాయి. ఈ డ్రింక్‌లో వాడే సోంపు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించి, తిన్న ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది. అలాగే సబ్జా గింజల్లో ఉండే ఫైబర్ మలబద్ధకం సమస్యను నివారిస్తుంది.బాదం పప్పులో ఉండే 'రిబోఫ్లావిన్', 'ఎల్-కార్నిటైన్' మెదడు కణాల అభివృద్ధికి తోడ్పడతాయి. ఇది జ్ఞాపకశక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి కీ రోల్ పోషిస్తాయి. జీడిపప్పు, పిస్తాల్లో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పాలు, డ్రై ఫ్రూట్స్ కలయిక వల్ల శరీరానికి కావలసిన కాల్షియం, మెగ్నీషియం అందుతాయి. ఇది ఎముకలు, పళ్లు బలంగా ఉండటానికి దోహదపడుతుంది.. వేసవికాలంలో ఎండ నుంచి సేద తీర్చాలంటే చల్లదనం గా ఉండాలి పైన చెప్పింది చిట్కాలను ఉపయోగి చు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అలాగే మండిపోతున్నాయి ఎండల్లో సహజంగా ప్రొద్దున్న పదిలోపు సాయంత్రం నాలుగు తర్వాతనే ఎలాంటి అయినా ప్రయాణాలు చేసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం మనమందరం బాగుండాలి మన సమాజం బాగుండాలి మనమందరము కలిసికట్టుకు ఐక్యమత్యంతో సమాజ నిర్మాణానికి పర్యావరణ సమతుల్యం కాపాడడానికి కృషి చేయడానికి ముందు ఉండాలి.

# కల్హే ర్ మండలం లోని. ప్రతి గ్రామంలో కన్నుల పండుగ.వైభవంగా హనుమాన్ జయంతి. వేడుకలు నిర్వహణ

**కల్హే ర్. 2.ఏప్రిల్. ప్రజా జ్యోతి...**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్. కల్హే ర్. కృష్ణ నాపూర్ మాసానపల్లి నాగధర్. మార్డి.మహదేవప.ల్లి.రాపర్తి. మీర్ఖంపేట్.ఖానాపూర్ (కే )ఖానాపూర్ (బి) గండల గురువారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఉంయంలో భక్తులు ప్రత్యేక పూజలు, ధ్వజారోహణ, వవి అభిషేకాలు నిర్వహించారు. జై భజరంగబలి జై హనుమాన్. జై పన్న పవనసుత రామ. జై జై రామా జై హనుమాన్ అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.. పలురకాలుగా భజనలతో భక్తి పూర్వకం భక్తులు ఆనంద ముక్తులు కావడానికి భక్తి గొప్ప మార్గమని స్థానిక ఆలయ పూజారులు తెలిపారు.అనంతరం అన్నదాన



కార్యక్రమంలోఅన్న ప్రసాద వితరణ. నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతిని నిర్వహించుకోవడం జరిగింది.

# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, ఏప్రిల్ 02 :**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్, బిసి కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మికుల అధ్యక్షులు రమేష్, వీరేశం, ఆశన్న, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణ గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ఎలా పాటుపడాలని తీర్మానాలు..



**కల్హేర్ 2ఏప్రిల్ (ప్రజాజ్యోతి)**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలిహేరులోని. మీర్ఖంపేట్.రాపర్తి కృష్ణాపూర్ మారుడి బిబిపేట్ కల్హే ర్ మహదేవ్ పల్లి మాసంపల్లి అలీ ఖాన్ పల్లి పొమ్యా నాయక్ తండ. ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు గ్రామసభ సభలు నిర్వహించడం జరిగింది గ్రామ సభలో ప్రతి గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం మురికి కాలువల నిర్మాణం రోడ్ల నిర్మాణం హరిత విప్లవం వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది . మండల కేంద్రమైన కల్హే ర్ లో నిర్వహించిన గ్రామసభలో స్థానిక కల్హే ర్ ఎంపీడీవో హరి నందన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గ్రామంలో అవసరాలనియమిత్వం నీటి ఎద్దడి పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమానికి. గ్రామ సర్పంచ్ కోడి గంగారాం ఉప సర్పంచ్ పెరుమళ్ల మహేష్ వార్డ్ మెంబర్లు ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది.గ్రామ గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ చారి మరియు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు. స్థానిక సీనియర్ నాయకులు. వెలుగు సిబ్బంది అధికారులు అనతాధికారులు ప్రజలు సభ నిర్వహణలో పాల్గొని దిగ్విజయం చేశారు.

## సర్వాయి పాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

**మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్**



**తొర్రూరు, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి ):** రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో గురువారం విశ్రాంతి భవనం ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారత మాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,తూర్పాటి రవి,పేర్ల జంపన్న,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,జివిస్వీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెవిస్ పివిస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్,రావుల శోభన్ బాబు,కెఎంపిఎస్ అధ్యక్షుడు చీకటి రమేష్ గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి పబ్బాల రాము గౌడ్, గౌడ సంఘం నేత నాయకులు నిమ్మల వెంకన్న గౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, కొయ్యడ కుమారస్వామి గౌడ్,రాజ్ కుమార్ గౌడ్, ఎల్లా గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఉంటేనే హీరో-లేకుంటే జీరో

**- మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీపాల్ రెడ్డి**

**మరిపెడ,ఏప్రిల్2(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అత్యవసరమని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి సూచించారు.



ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఎక్కువగా ప్రమాదాలకుగురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాల కారణంగా మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు.అలాంటి ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.ప్రయాణం చిన్నదైనా, పెద్దదైనా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు.హెల్మెట్ లేకుండా చేసే ప్రతి ప్రయాణం ప్రమాదకరమని హెచ్చరించిన ఆయన, ముఖ్యంగా యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకోవాలని కోరారు.రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రజల ప్రాణ రక్షణ కోసమే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు
- అందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు
- సంగుపేట గుట్ట వద్ద పరిశ్రల ఏర్పాటుకు కృషి- ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం
- అల్మాయిపేట గ్రామసభలో మంత్రి దామోదర రాజనర్సింహ



**అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల్లో భాగంగా గురువారం అందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటైన గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ. 3.50 కోట్ల రుణాలు అందించగా, రూ. 2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, భీమా పథకాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు కు ముందుకు వస్తే రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట--కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు.గ్రామంలో మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు.ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, త్వరలో సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు.పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి,



రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద రూ. 800 కోట్లను అందజేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని, నాలుగు లక్షల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు 50 వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ముగ్గురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి జనగం రామారావుపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న**



**కొత్తగూడ ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి:** గంగారం మండలంలోని దుబ్బగూడం గ్రామానికి చెందిన వ్యవసాయ ఎరువుల, వడ్డీ వ్యాపారి జనగాం రామారావు పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న కోరారు. మారుమూల ఏజెన్సీ గిరిజన గుడాలలో ఆదివాసి ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దుబ్బగూడం పరిసర గ్రామాల్లో ఆదివాసి రైతులు వ్యవసాయ నిమిత్తం తనని ఆశ్రయిస్తే అదిక వడ్డీల లతో గిరిజన ఆదివాసీ రైతులను మోసం చేయడం సరైంది కాదని ఆరోపించారు. ఎరువుల షాపు ఏర్పాటు చేసుకుని బిల్ రసీదు లేకుండా అధిక ధరలకు ఎరువులను రైతులకు ఇచ్చేవాడని తెలిపారు. రైతుల ధాన్యాన్ని అప్పు కింద తన ఇష్టమైన ధర కు కొనుగోలు చేసి రైతులను ధగ చేయడం సరైంది కాదని తెలిపారు. ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేయాలనీ కోరుతున్నాం. ఆదివాసీ ప్రజలపై మోపిన అధిక వడ్డీని రద్దు చేయాలనీ పుల్లన్న డిమాండ్ చేశారు.